కథా నిలయం
5233

# నేరము - శిక్ష

"ఈ జీవిని తెచ్చావేం? వెర్రి మొహమా! ఇంకా ఆయుర్దాయమున్నదన్నాడే నీ కోలీగ్. చిత్రగుప్తా విన్నాడు. శమన్ చిరచిరలాడి విసుక్కున్నాడు."

"చాలా కేసులు పెండింగులో వున్నాయి. బతికి వుండాల్సిన వాళ్ళని గూడా తెస్తే యింకాపని యెక్కువ కావటంలేదూ? బుద్ధిహీనుడా!" కసిరాడు న్యాయనిర్ణేత ధర్మరాజు.

భటుడు తెల్లని వళ్ళు బయటబెట్టి నవ్వాడు. వాడీ మధ్య నైట్ క్లాసెస్‌కి అటెండయి, చదువనూ వ్రాయనూ నేర్చి, చాలా చదివాడు. తెలివి మీరాడు.

పర్లేదు సార్! సత్యవాన్ అనే ఆసామి, మాపిటేళ తలనెప్పి అని పడిపోయినాడా. ఆయన ఆలిగారు తెల్లార్లూ మీతో పోరాడి మీ యెంటబడి వచ్చి, తెల్లారే తలికి మొగుడి పేణాలు లాక్కెళ్ళింది గాదా సామీ. పత్యావాన్ రేపిటేల బతికాడు. ఈడకి రానే లేదు. ఇంగ లోహితాసుడనే బుల్లోడిని, పొద్దూకే యేళకి, పాము కాటేసినాది. పడిపోయినాడు. సచ్చాడనుకుని వాళ్ళమ్మ ప్రేత భూమికి తెస్తే, మొగుడు సత్తెకాలం మడిసి, సత్తె హరిశ్చంద్రుడొప్పుకోలేదు. కట్నం చెల్లించాలన్నాడు. అంత్య క్రియలు చేయనీయక, జబర్దస్తీ చేశాడు. డబ్బు లేదన్నదా తల్లి.

లేదంటావేం? మిలమిల మెరిసే మంగళ సూత్రముండెగా దాన్నమ్మి కాటికి సుంకం చెల్లించు. నాకివ్వాల్సిన బియ్యం. గుడ్డా యివ్వక్కరలేదులే. వదిలేశాను. అన్నాడు దాంతో ఆ కాటికావరి తన మొగుడేనని గుర్తించిందా యిల్లాలు. రొక్కం లేదు గనక, మంగళసూత్రం అమ్మి రొక్కం తేటాసికెళ్ళి, నేరం

నెత్తికెక్కినిచుకుని తిరిగి వచ్చేసింది. అప్పటికి తెల్లారింది గదా సామీ. దొంగా, హంతక్ అని తల నరకమని యజమాని అన. తీరా చూస్తే, శివ, బ్రహ్మ, విష్ణు, విశ్వామిత్ర ఋషి కనిపించారు.

అదంతా మాయ. నీ కొడుకు చావలేదు. అని చెప్పారు గదా సామీ. బమ్మర్షి, లేచిరా! అని పిలవగానే కుర్రోడు లేచి వచ్చినాడంట. ఇసుమంటి సంగటనలెన్నో యున్నాను సామీ యీ జీవిని రేపిటాలతోలేద్దాం. పర్లేదు అంటూనే వెళ్ళిపోయాడు కింకరుడు.

చిట్ఠా ఓపెన్ చేశాడు చిత్రగుప్త. సూర్యోదయమైంది.

యేమని చెప్పుకుంటారు మీరిద్దరూ. బిబ్రీఫ్, ఇంకా విచారించాల్సిన జీవులని పాశాలతో బిగించి లాక్కొస్తున్నారు. స్త్రీలను గౌరవించాలి. వారికి యెక్కువ అధికారాలివ్వాలి. వారిని గుర్తించాలి. అని మాయావి హరి చెప్పివెళ్లాడు. సెరండ్ టరమ్ గూడా, మరో కల్పంలో కూడా నేనే యీ కుర్చీలో బైఠాయించాలంటే, భూలోకంలోని ఆడపడుచులకి గుర్తింపు యివ్వాలి. ముందు నువ్వు నీ కంప్లయింట్ మొదలు పెట్టమ్మా" అన్నాడు న్యాయనిర్ణేత యమధర్మరాజు. మాంచి ఒడ్డూ, పొడుగూ, స్ఫురద్రూపి. మంచి దుస్తులు, అలంకారాలు. నవ్వుతూ వుంటాడు. దయగా మాట్లాడుతాడు.

థాంక్స్, యువరానర్! ఇక్కడన్నా నన్ను గుర్తించారు మా లోకంలో, మా ఇంట్లో నేను పురుక్కిందే జమ. ఇంకా నా జూగ్గా చెపితే ఐయామ్ బటెడాల్. ఈ జీవుడు అని తర్జనితో ప్రక్కనున్న జీవిని చూపించింది.

హిహ్ఠ్రైట్ డేంజరస్ మాన్, అబద్ధాలకోరు. డిక్టేటర్. యే విషయంలోనూ నా మాట నెగ్గనీయలేదు. 'వచ్చే జన్మలో నేను కావాలా? అక్కర్లేదా చెప్పేయ్' అన్నాడు. 'అక్కర్లేదు' అని న్యాయ నిర్ణేత యెదుటే చెపుతున్నాను' అంటుండగా గొంతు వణికి కళ్లు తడి అయినాయి.

యెందుకక్కర్లేదమ్మా! గొప్ప అందగాడు, దయా ధర్మం తెలిసిన వాడు సమర్థుడు. అలా మంచి చెపుతూ విడాకులు కాన్సిల్ చెయాలని ఆశించాడు ధర్మరాజు. జీవులు విడిపోయి నందువల్ల పెద్దగా లాభం లేదు. అన్ని జీవులూ పంచ భూతాత్మకమైనవే. అరు శత్రువులూ కలలే.

బ్రహ్మదేవుని నిర్ణయ ప్రకారం మీ ఇద్దరూ మాన్ అండ్ వైఫ్ అయినారు. బ్రహ్మరాత చెరపలేరుగదా మానవులు. గొప్ప స్త్రీ లెప్పుడూ వచ్చే జన్మలోగూడా వీడే భర్తగా కావాలని కోరుకుంటారు. వాడెట్టి వాడైనా సరే. నిందిస్తున్నావేమో. అన్న ప్రతీ మాట వేసిన ప్రతీ నిందా ఋజువు చేయాలి. ఇక్కడిదే పద్ధతి. మీ నేరాలన్నీ చిత్రాలోకెక్కి వుంటాయి. వెరిఫై చేస్తాం. జీవీ వేపు చూశాడు.

వెరీ యీజీ టూ ప్రూవ్ ధర్మాత్మా! ఐయామ్ డెస్పరేట్. ఇష్టం లేకపోయినా, అది తల్చర్ గాదని నమ్మినా, విధికృతం కింద ఋజువు చేస్తాను. తనకు పెళ్ళిలో నమ్మకం లేదని చెపుతూ చాలా మందికి పెళ్ళిళ్ళు చేశాడు. ముఖ్యంగా తనవేపు జీవులకి ఫిక్స్ చేశాడు. కాని నేనాటాపిక్ యెత్తగానే గేలిచేసి తీసి పారేశాడు.

'మా వాళ్ళలో యిన్ని పెళ్ళిళ్ళయినాయా. ఒక్కరూ సుఖంగా లేరు. ఒక్క కాపురం సరిగ్గా నడవటం లేదు" అని దాటేస్తాడు. ఆ స్వభావాన్నేమంటారు? యువరానర్! కన్నింగ్ అంటారు. అలాగే నేను నగల టాపిక్ యెత్తగానే, 'దొంగలు గొంతుపిసికి యెత్తుకుపోతారు. బ్రిటిష్ మహారాణిని చూడు. ముత్యాల దండ తప్ప యేమీ పెట్టుకోదు. నీకు ముత్యాలదండ వుండెగా. మా అమ్మ వంటిమీదేమున్నది ఆమెకు రవిక గూడా లేదు. అని దాటేశాడు వద్దులే అని సరిపెట్టుకున్నా.

"మా అమ్మా, నా చెల్లెలూ యెంత మంచివాళ్ళు. నీవంటె యెంతో ఆపేక్ష. మూడు జతల బంగారు గాజులూ, మెడలో గోవర్ధన గొలుసు మూడు పేటలదీ చేయించిపెట్టు"అని రికమెండ్ చేశారు. నీకు అసహనం యెక్కువ అవుతున్నది. వాళ్ళని నిష్కా రణంగా ద్వేషిస్తూ, నలుగురితో వాళ్ళమీద నేరాలు చెపుతూ నిందలు వేస్తున్నావు."

అలా మాట్లాడుతాడు గానీ, నిజంగా చేయించడు. నాకు రికమెండేషనెందుకు. యువరానర్! మొగుడుగా తానే చేయిం చలేడా? సరససల్లాపాలాడాలని అభిలాషట అందుకని.

'నా ఫ్రెండ్ గోఖేల్ తన మేనల్లుడిని మెడిసిన్ చదివిస్తు న్నాడు. కాని తెలివితక్కువవాడు. అందుకని నేను

'నీ మేనల్లుడు, మెడికల్ స్టూడెంట్సుతో, నర్సులతో స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. కూతుర్నివ్వాలని గదా చదివిస్తు న్నావు. వాడెవర్నో చేసుకుని యెటో చెక్కేస్తాడు. నీవు నీ

కూతురికోసం మరొకడిని వెతికి కట్నం పొయ్యాల్సివస్తుంది. త్వరగా ఆ పెళ్ళి కానిచ్చేయ్!' అని వూదరపెడితే, నా ఫ్రెండ్ తెలివినబడి, పెళ్ళి చేసేశాడు. నే కలగజేసుకోకపోతే యేమ యేదో.' అని నవ్వుతాడు పడగ్గదిలో. దానికన్న యింకా గొప్ప సల్లాపం చేశాడు యువరానర్!

'మా వాళ్ళంతా తలో మాటా అన్నారు మా అమ్మని. పాపం ఆవిడ దిగాలబడింది. అన్ని వాడిమాటలు పడినందుకు యేడిచింది. ఆవిడ దుఃఖానికీ అనీజీగా ఫీలవటానికీ నువే కారణం. పెళ్ళి మానుకున్నావా, అదీ నీదే తప్పు. పోనీ పెళ్ళయినట్టు నటిద్దామనన్నా లేదు నీకు, సత్తువో యిత్తడివో రెండు బిళ్ళలు గుచ్చి, పోనీ నకిలీవైవా, తాడుగ్గుచ్చి, అంద రికీ కనబడేట్టు మెడలో వేలాడేసుకుంటే సరిపోలా?

'ఇదేం బాగాలేదు నరసూ' నీ కొడుకు దానికోసం, రోజూ ఆ వూరెళ్ళి రావటం యేం బావుంది? మన దొడ్లో పాకలో వుం టుందీ, లేదా ధాన్యం పోసుకునే గది ఖాళీగా వున్నది. అదీ దాని సంతూ అందులో వుంటారు. నీకామాత్రం తోచలేదు. వాడిని ఒంటరివాడిని చేయాలని చూస్తున్నావా యేం? వాడేం తప్పు చేశాడూ. వయసుకి తగ్గ పని చేశాడు. మన శాఖేగా, మన వాళ్ళేగా, ఆ అమ్మాయిది తప్పా? నీ మూర్ఖత్వం ఒప్పా. మేలు మేలు.' అని కూకలేశారు.'

యువరానర్ అలా నవ్వుతూ పేలుతూ, తనవాళ్ళ ఔదా ర్యం నా అసమర్థతా వెల్లడిస్తాడు. ఊరికే తీయగా మాట్లాడు తాడు గాని యువరానర్! నిజంగా తీసికెళ్ళి ఆదరించలేదు గద్దా.

యెక్కడ దాక్కోను? ఈ చాకిరీ తప్పించుకోటమెట్లా? రోజూ యీ మాటలు యీటెల్లై నన్ను గుచ్చాల్సిందేనా? చూడ చుట్టమూ మొక్కదైవమూ లేనట్టేనా? అంతా మిథ్యేనా?' అని అలమటించిపోయాను. ధర్మాత్మా!"

యమధర్మరాజు చిత్రగుప్తుని వంక చూశాడు. చిత్రగుప్తుడు చిట్టా తిరగేసి చూపించాడు. నిజమేనని ఋజువైంది.

రెండో జీవునివంక చూస్తే, చేతులు కట్టుకు నిలబడి, ఒక కాలాడిస్తూ దిలాసాగా నవ్వుతున్నాడు. యేమంటావన్నట్టు చూస్తే,

"నాకేం తప్పుగా కనబడలేదు యువరానర్!"

"మరి నువ్వు మరొకరిని గురించి ఆదుర్దా వెల్లడించే సమయంలో యింట్లో నీకు ఆ యీడు పిల్ల కనబడలేదా?" అన్నది మొదటి జీవి.

"నేను నీ కూతురు కోసం యెవర్నీ చదివించటం లేదు." అన్నాడా జీవిని చూస్తూ. మళ్ళా ధర్మరాజుతో అన్నాడు.

"దీని కూతురు, తనకు నచ్చినవాడిని తానే తెచ్చుకోవాలని నా ఐడియా యువరానర్!" అన్నాడు తొణక్కుండా.

మొదటిజీవి నిలేసినట్టు చూసింది.

"మీ బాస్ కూతురు మరొక ఆఫీసర్‌తో రాత్రులందు షైర్లు చేస్తుంటే, మీ బాస్‌కేం చేయాలో తెలియక, నీతో మొరబెట్టుకుంటే, నువ్వెళ్ళి, ఆ ఆఫీసర్ని నిలేశావుట. 'పెళ్ళి చేసుకునే వుద్దేశమున్నదా? నీ దోవన నువ్వు వుడాయిస్తే పిల్ల గతేమిటి,

నీమీద భ్రమ పెట్టుకుని మరొకడిని తిరస్కరిస్తుంది. ప్రెగ్నెన్సీ రావచ్చు. అపుడు నువ్వు చెక్కేసినా పిల్లకే చెడ్డపేరు. నీ ఐడియా తేల్చివేయాలి వాళ్ళే.' అనేప్పటికి ఆ ఆఫీసర్ ఠారెత్తి మరింక పిల్లను ఫ్లర్ట్ చేయమని లూర్ చేయలేదుట. ఈ సరాగం నాతో చెప్పటంలో నీ వుద్దేశమేమిటి? నువ్వు పత్తిత్తువా? బాగా ఫ్లర్ట్ చేయించి, సమయానికి తతంగం అనవసరం. యేమిటి బాధ? చేసుకోకపోతేనేం? వదిలేస్తానని భయమా? యెందుకు తిరగనిచ్చారు? కట్టేకపోయారూ? నాది మంచి మనసు. నాకు వంచించాలని లేదు, నాది స్వార్థం గాదు.' అలా యెకసక్కెలాడలేదూ? మరొకర్నెట్లా నిలేస్తా?" అని వురిమింది.

"తను గొప్ప పెద్ద మనిషినని పొగడుకుంటున్నాడు. యువరానర్!"

యమధర్మరాజుకీ నవ్వు వచ్చింది. ఈ కలహానికి అంతం లేదేమో. చిత్రగుప్తుని వంక చూస్తే మళ్ళ చిట్ఠా పేజీలు తిప్పి చూపాడు.

యువరానర్: నేను చెప్పేకునేదీ వినాలి. ఏది ధర్మం యేది అదర్మం తేల్చండి. శిక్ష అంటె నేను వెరవను. పుట్టటమే ఒక పెద్ద శిక్ష. అనుభవించడానికే పుడతాము. జీవితమంతా శిక్షే అని చెప్పటానికే జీసస్ శిలువ మోస్తూ వెళ్ళి శిలువ నెక్కాడు. ఈ జీవివేవు జీవులన్నీ నా మీద నిందలు, నిష్ఠురాలు అపనిందలు వేస్తూ, నాచెత్తిన చెయ్యి పెటాలనీ, నన్ను అప్పాల పాలు చేయాలనీ ట్రై చేయడం అధర్మంగాదా? మంచి చెబితే విన్నారా? ప్రతీ మంచి సలహాకీ పెడర్థం తీశారు. నా పొమంన్మ

తా తినేస్తు" దీర్ఘం తీస్తు కదుల్తు బాధ వెల్లడి కాకుండా బింకం గా చూస్తు చెప్పుకెల్తున్నాడు రెండవ జీవి.

యమధర్మరాజు సానుభూతితో తలప్పాపుతూ వింటున్నాడు

మొదటి జీవి కస్సుమని లేచింది.

“మే మెట్లాటివారమో, నీవు మొదటే విన్నావుగదూ? ఊబి లోకి దిగద్దనీ, కష్టాలపాలు కావద్దనీ, నీవేపుజీవులు నీకువార్నిం గ్ యివ్వలేదూ? చెపుడా? తెలిసే దిగావు బురదగుంటలోకి, నేను నీకు హానిజరగబోతున్నదని తెలియగానే, ఆవచ్చిన జీవుల్ని తరిమేస్తుంటే పని కల్పించుకుని, మెడిల్‌సమ్ క్రీచర్‌లాగా, జోక్యం కల్పించుకుని నెత్తినెక్కించుకుంటే తప్పెవదీ? “రీజన్ చేసింది. తరువాత నన్ను నొప్పించాలని కాకపోతే వాళ్లకుల్సి తం నాకు తెలియజిప్పడ మెందుకూ? దండగ. నీకసలు ఒళ్లు తెలియదేమో. నువ్వు అందంగా లేవని చాలాసార్లు తెలియ జెప్పావు. ఫ్లర్ట్ చేసేప్పుడు అందంగా కనిపించానా? ఆనాడు కంటికి పొరలున్నాయేమో. మనిషి స్వాధీనమయాక పొరలు విడి పోయాయేమో. గుండెలుంటే అందగత్తైనా, డబ్బుగల దాన్నీ పెళ్లాడాలి. పిరికి. అదిచెప్పినట్లు వింటానేమోనని భయం. ఇప్పుడైతే నన్నొదిపించటానికి అనువుగా వున్నది. యెప్పటి సంగతో యెందుకు? నీవెనక చాలా జీవులున్నా యిప్పుడు. వారిలో సెలక్టు చేసుకో చూద్దాం. నీస్వంతడబ్బు యేభాగ్యశాలి ఆలకిస్తుందో చూద్దాం. డబ్బుమీద అధికారమివ్వక సిక్కితే యెవరు నిన్నుపట్టుకు వేలాడుతారో చూద్దాం అంటూ రెండో జీవుడిని సెట్టింది.

"హా! ప్రియా హా!నాథా! హా! ప్రియతమా!" అలా అనేక రకాలుగా పిలుస్తు వచ్చిచుట్టుముట్టారు. రెండోజీవుడిని. ఏదో కొనిబెట్టమనేవాళ్లు, అప్పగావాలనేవాళ్లు పరీక్షపాసుచేయించ మనేవాళ్లు మార్కులు వేయించమనేవాళ్ళు ఉద్యోగా లిప్పించ మనేవాళ్లు లాగటం గుంజటం చేశారు. జీవుడందర్నీ విదిలించి పోరాడి బైటపడి మొదటి జీవుని పక్కకివచ్చి నిలబడ్డాడు. నవ్వుతున్నాడు.

"యేం వినబడి వచ్చేశావేం? వాళ్ళందర్నీ పొగుడుతూ వాళ్ళ పక్షం మాట్లాడుతూ, నన్ను కించపరచే వాడివే. తలపట్టి పోయిందా? కుక్క పిల్లలాగా, బెల్లం కొట్టిన రాయిలాగా, చెప్పు కింద రాయిలాగా, మన్నుదిన్న పాములాగా ఉండే జీవి కావా లినీకు. ఔనా? యువరానర్! యు ఆర్ ది క్వీన్ విత్ ఇన్ ఫోర్ వాల్స్ అని తీయని మాటలతో చెల్లించి, దాసిగ మార్చేశాడు. దేనిమీద అధికారమివ్వడు. చాలా నేర్పరి. అధికారం గుప్పెట్లో పెట్టుకోటం స్పెషలైజ్ చేశాడు. డబ్బు మీద, పిల్లల మీదా, దేనిమీదా అధికారమివ్వడు. నేను వేసుకున్న పూలమొక్కలన్నీ పీకేయమని ఆర్డరిచ్చాడు. ముగ్గు వేసుకుంటే, బాల్చిలతో నీళ్ళు తెచ్చి కడిగేయమన్నాడు. సానలాగ వుండాలిట యింటి ముందు.కళ్ళకింపుగ, తివాసీపరచినట్టు, రంగవల్లి వుండరాదుట న్యాయంగా వున్నదా? తోటలూ, దొడ్లూ, పొలాలు, స్థలాలు న్నట్లు చాలామందిని పనివాళ్ళుగా పెట్టి, వారినిమేపమన్నాడు, రుచిగా వండి పెట్టి అప్పుడప్పుడు ఛేంజ్ యిస్తువుంటే, తాగి తొంగుంటారుట".

"నీవన్నీ విపరీతార్థాలు తీస్తున్నావు. పూలకోసం జనం

గేటు లోపలికొచ్చేస్తారని మొక్కలు జికేయమన్నాను. నీకు పనిచేయించడం రాదు. దూబరా చేయటం వచ్చు. అందుకని మితంగా యిస్తే అదోతప్పు జీపుడు సమర్ధించుకున్నాడు.

యువరానర్! అన్నీ నా మంచికే నంటూ, తన చిత్తమొ మెచ్చినట్టుంటాడు. దొంగమాటలు, మనిషి లొంగి రాకపోగా నే వెక్కిరించి, దూషించి, కించపరుస్తాడు. పనివాళ్ళెదుటే నేరం కాదంటారా?

నేను చెప్పినట్టు విననివాళ్ళు బాగుపడ్డారా? సుఖంగ వున్నారా? నువ్వు వినకపోతే వాళ్ళల్లేనే అయి వుండేదానివి. నువ్వు చేసిన దాస్యంవల్లే నేడు సుఖంగ వున్నావు. గర్వంగా చూశాడు.

విన్నారుగ యువరానర్! తానే ఒప్పుకున్నాడు. మాయల మరాటీ బాలనాగమ్మను కుక్కగా మార్చినట్టు, నన్ను పప్పీగా మార్చేశాడు. అది నేరం కాదా? నాదేనా నేరం? శిక్ష నాకేనా? ఈ మాటల గారడీ వానికి లేదా? యేడుపు మొహం పెట్టింది జీవి.

శిక్షాస్మృతి చదివిన యమధర్మరాజు నవ్వుతూ చూశాడు

యెవరొచ్చినా వాళ్ళకి కావలసినవి వాళ్ళు పట్టుకుపోతుంటే చూస్తు వుండిపోవాలిట. కాని నేను ప్రేమగా యిచ్చుకుంటే అడ్డుపడతాడుట. గేలిచేసి యీసడించి కొట్టినా పూసుకు తిరగాలిట. న్యాయమేనంటారా? యువరానర్! నాకిక్కడే బాగుంది. నేను వెళ్ళను. కనీసం మీరు నాగోడైనా వింటున్నారు. ఆ జీవు

డినే పంపేయండి యువరానర్! దీనంగా అడిగింది.

ఈ లోపల తక్కిన జీవులన్నీ గొల్లున గోల మొదలెట్టినై వారికి శిక్షలు వేసి పంపేయాలి. జీవులు నిండిపోయి అండర్ ట్రయల్సు అయితే యిక్కడే నేరాలు జరగచ్చు.

ఓదార్పుగా చూస్తూ యమధర్మరాజు శిక్ష వివరించాడు.

మీరిద్దరూ పొలిటికల్ కేండిడేట్స్‌గా భూలోకంలో పుట్టి. ప్రత్యర్థులై, స్కోర్ చేసుకోండి, నాకింకా చాలా పని వున్నది. వాయువేగ, మనోవేగం మీద వెళ్లారు.

అదేం శిక్ష. అది శిక్షకాదే. పొలిటీషియన్సు స్టాండ యేది ప్రజాసేవ, దేశసేవా చేయటానికి, దీనజనోద్ధరణ చేయడానికి డౌన్ ట్రాడెన్స్, దళితులనీ, వెనుకబడ్డ వారినీ, మైనారిటీలనూ కాపాడుతూ వారికి మేలు చేసేందుకు నిలబడతారు. పొలిటికల్ ఫీల్డులో వున్న ఒక పెద్దమనిషి. పాలిటిక్స్ స్కోర్ చేసుకోడానికి కాదు. అన్నారు దేశాన్ని వుద్ధరించి, ప్రజలను ప్రగతి పథం వేపు నడిపించి, దేశానికి పేరు తేవటానికి అన్నారు యువ రానర్ నాకంత సమర్థతా, ప్రతిభా లేవే. అని తెల్లమొహం వేసింది జీవి.

అలా కనబడుతుంది కానీ జీవీ రాజకీయాలూ, గృహ కీ యాలు ఒకటే. యెత్తుకు పై యెత్తులేస్తు చతురంగం ఆడతారు. నేను కళ్ళజోడిస్తాను. అది పెట్టకుని చూడు. నిజం తెలుస్తుంది పో. ఆ జీవుడు వెళ్ళిపోయినాడప్పుడే. మంచివాడు. పో. అని పంపేశాడు యమధర్మరాజు.

కింకరుడొచ్చి జీవిని పదిలంగా భూమిమీద దింపి వెళ్లాడు.